క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ట



హోమంలో పాల్గొన్న భక్తులు

మోతుగూడెం: పొల్లూరు గ్రామ సమీపంలో మల్లవరం గ్రామం వద్ద గౌరీ మాతా మల్లేశ్వరస్వామి ఆలయంలో గురువారం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా జరిగింది. కుమారస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమాలు తదితర కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమానికి ఏపీ జెన్‌కో అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు సతీష్, పేపకాయల శ్రీను, శివరామకృష్ణ తదితరులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

చెరువు పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ హనుమంతరావు

జి.మాడుగుల: సొలభం పంచాయతీ పిడుగుబయలులో అమృత సరోవర్ ప్రాజెక్టు ద్వారా చెరువు పనులను సర్పంచ్ ఐనరం హనుమంతరావు గురువారం భూమిపూజ చేశారు. ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న చెరువు పనుల వల్ల అనేక మంది జాబ్‌కార్డుదారులకు ఉపాధి లభిస్తుందన్నారు. జాబ్‌కార్డుదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. గ్రామ సచివాలయ, సిబ్బంది, వార్డు సభ్యులు, వలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

భారీ అన్న సమారాధన



అన్నసమారాధనలో భక్తులు

రాజవొమ్మంగి: స్థానిక షిర్డీ సాయిబాబా మందిరంలో గురువారం భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. స్థానికులతో పాటు పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు బాబాను దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. హైదరాబాద్‌కు చెందిన చాగంటి రవికుమార్, సీతాదేవి దంపతులు అన్నదానం కోసం విరాళం అందజేసినట్లు ఆలయ కమిటి సభ్యులు తెలిపారు.

ఘనంగా వసంత పంచమి



పూజలు చేస్తున్న భక్తులు

రాజవొమ్మంగి: వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని షిర్డీసాయి మందిరంలో సరస్వతి దేవికి పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సామూహిక అక్షరాభ్యాసం



కార్యక్రమంలో తల్లిదండ్రులతో చిన్నారులు

చింతపల్లిరూరల్: స్థానిక విజ్ఞాన భారతి పాఠశాలలో గురరువారం సామూహిక అక్షరభ్యాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మాఘశుద్ధ పంచమి సరస్వతి దేవి జన్మదినం సందర్భంగా నిర్వహించిన అక్షరభ్యాస కార్యక్రమంలో సుమారు 100 మంది చిన్నారులు పాల్గొన్నారు. బాసర అమ్మవారి ఆలయం వద్ద పూజలు చేసిన కుంకుమను, సరస్వతి దేవి యంత్రాలను పంపిణీ చేశారు.ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, కరస్పాండెంట్ గెమ్మెలి మోహన్, వేదపండితులు పాల్గొన్నారు.

మువ్వన్నెల పతాకం రెపరెపలు



కలెక్టర్ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న జేసీ శివ శ్రీనివాస్



చింతపల్లిలో గణతంత్ర వేడుకలో మాట్లాడుతున్న ఏఎస్పీ శివ ప్రతాప్ కిశోర్



రంపచోడవరంలో జెండాకు వందనం చేస్తున్న ఏఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా



కొయ్యూరులో జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో మేరీరోజ్, ఎంపీపీ రమేష్



గంగవరంలో జెండా ఆవిష్కరణలో పాల్గొన్న ఎంపీడీవో శ్రీనివాసులు, ప్రజాప్రతినిధులు



రాజవొమ్మంగిలో జెండా ఆవిష్కరణలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు



ఐటీడీఏ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న ఐటీడీఏ పీవో గోపాలకృష్ణ



పెదబయలు పోలీసు స్టేషన్‌లో జెండాకు వందనం చేస్తున్న డీఎస్పీ చరణ్ రాజ్



హుకుంపేటలో జెండా ఆవిష్కరణలో ఎంపీపీ రాజుబాబు, జెడ్పీటీసీ మత్స్యలింగం, అధికారులు

- ఘనంగా గణతంత్ర దినోత్సవం
- విద్యార్థులకు బహుమతులు అందజేత

అరకులోయ రూరల్: గణతంత్ర దినోత్సవాన్ని అల్లూరి జిల్లా వ్యాప్తంగా గురువారం ఘనంగా జరుపుకున్నారు. వాడవాడలా జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ రచించిన భారత రాజ్యాంగం1950 జనవరి 26న పూర్తిస్థాయిలో అమల్లోకి వచ్చిన సందర్భంగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. భారత రాజ్యాంగం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. అన్ని వర్గాల వారికి ఉపయోగపడే విధంగా డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ రాజ్యాంగాన్ని రచించారని చెప్పారు.ఎందరో త్యాగవీరుల ఫలితంగానే స్వేచ్ఛా జీవితాన్ని గడుపుతున్నామన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన వారిని స్మరించుకోవాలని చెప్పారు. రాజ్యాంగం ద్వారా గిరిజనులకు రిజర్వేషన్ ద్వారా ప్రత్యేకమైన హక్కులు అందాయన్నారు. గణతంత్ర వేడుకల్లో భాగంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. విద్యార్థులకు ట్యాబ్‌లు, చాక్లెట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. రాజ్యాంగాన్ని కాపాడుతామంటూ విద్యార్థులు, అధికారులు ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.

పాడేరు రూరల్: పాడేరులో వివిధ ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో జాయింట్ కలెక్టర్ జె.శివశ్రీనివాస్, ఐటీడీఏ పీవో ఆర్.గోపాలకృష్ణ, సబ్ కలెక్టర్ వి.అభిషేక్, తహసీల్దార్లు త్రినాథనాయుడు, చిన్నికృష్ణ, బీవీ రామారావు, ఎస్‌డీసీ వి.వి.వర్మ, జిల్లా ఖజనాధికారి ప్రసాద్‌బాబు, ఏపీవోలు వి.ఎస్.ప్రభాకర్, ఎం.వెంకటేశ్వరరావు, గిరిజన సంక్షేమ శాఖ డీడీ కొండలరావు, ఈఈ డి.వి.ఆర్.ఎం.రాజు, ఏవో హేమలత, డీపీఆర్‌వో గోవిందరాజులు తదితరులు జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఐటీడీఏ కార్యాలయంలోస్వాతంత్ర్య సమరయోధులైన అల్లూరి సీతారామరాజు, గాం మల్లుదొర విగ్రహాలకు పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు.

అరకులోయ రూరల్: పద్మాపురం పంచాయతీ బొండంగూడ పాఠశాలలో జరిగిన వేడుకలో అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. స్వతంత్ర్యం కోసం పోరాడిన నాయకులు ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. తహసీల్దార్, పోలీసు, డిగ్రీ కాలేజీ తదితర చోట్ల జరిగిన వేడుకల్లో తహసీల్దార్ వేణుగోపాల్, సీఐ జి.డి.బాబు, ప్రిన్సిపాళ్లు భరత్‌కుమార్‌నాయక్, రామకృష్ణ, ఎంపీపీ ఉషారాణి, మండల పార్టీ కన్వీనర్ పట్టాసి సంపత్‌కుమార్, సర్పంచ్ సుస్మిత, నాయకులు శెట్టి అప్పాలు, రఘునాథ్, సుంద్ర, యాసిన్, హెచ్‌ఎం సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

అనంతగిరి: శివలింగపురం గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాలలో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, ఎంపీపీ శెట్టి నీలవేణి, ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శెట్టి గంగాధరస్వామి, నాయకులు గంగులు, ఎంఈవో వెంకటరావు, హెచ్‌ఎం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ: మండల కేంద్రంలో వివిధ చోట్ల జరిగిన వేడుకలో డిప్యూటీ తహసీల్దార్ ముజీబ్, ఎంపీడీవో నగేష్, ఎంపీపీ బాక ఈశ్వరి, హెచ్‌ఎం విలియం కేరీ, జెడ్పీటీసీ సభ్యురాలు జానకమ్మ, మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్, డైరెక్టర్ రాజారమేష్, సొర్రు, నాయకులు శాంతి పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: మండల కేంద్రంలో వివిధ చోట్ల జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో తహసీల్దార్ నర్సమ్మ, ఎంపీడీవో రమేష్, సీఆర్‌పీఎఫ్ అధికారులు, ఎస్ఈ కె.వి.నాగేశ్వరరావు, ఎంఈవో చెల్లయ్య, సర్పంచ్‌లు రమేష్, భాగ్యవతి, నీలకంఠం , ఎంపీటీసీ సభ్యులు కమల, సుబ్బలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెదబయలు: మండల కేంద్రంలోని జరిగిన గణతంత్ర వేడుకల్లో సీఆర్‌పీఎఫ్ 198 బెటాలియన్ డీఎస్పీ పి.చరణ్‌రాజ్, తహసీల్దార్ బాబూరావు, జీసీసీ బీఎం గాసి, సీడీపీవో నాగమణి, హెచ్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: మండల కేంద్రంలో జరిగిన వేడుకల్లో తహసీల్దార్ రాజ్యలక్ష్మి, ఇన్‌చార్జి ఎంపీడీవో రామచంద్రరావు, ఎంపీపీ కూడా రాజుబాబు, జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం, ఎస్ఐ సతీష్, సీడీపీవో బాలచంద్రమణి దేవి తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండలంలో పలు చోట్ల జరిగిన వేడుకల్లో తహసీల్దార్ కె.అప్పలస్వామి, ఎంపీడీవో లోహిత్ జయసాగర్, సీఐ సత్యనారాయణ, ఎస్ఐ శ్రీనివాస్, వైద్యాధికారి డాక్టర్ శశికాంత్, ప్రిన్సిపాళ్లు పారయ్య, కె.కె.దొర, వేణుప్రసాద్, హెచ్‌ఎంలు బాలరాజు, ప్రదీప్‌చంద్ర, మత్స్యరాజు, శ్యామ్‌సుందరం, సువర్ణకుమారి, కేజీబీవీ ప్రత్యేకాధికారి పార్వతీ, సర్పంచ్‌లు కె.రాంబాబు, ఐ.హనుమంతరావు, ఎంపీటీసీ సభ్యుడు సన్యాసిదొర పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: మండల కేంద్రంలో జరిగిన వేడుకల్లో తహసీల్దార్ రాజ్‌కుమార్, సీఐ అశోక్‌కుమార్, ఏవో మధుసూదన్, ప్రిన్సిపాల్ రమణారావు, లక్ష్మీ, కేజీబీవీ ప్రత్యేకాధికారి ఉషారాణి, హెచ్‌ఎం గణేశ్వరరావు, స్వామి పాల్గొన్నారు.

చింతపల్లి: మండలంలోని జరిగిన వేడుకల్లో ఏఎస్పీ శివప్రతాప్ కిశోర్, ఏవో కన్నబాబు పాల్గొన్నారు.

కొయ్యూరు: మండలంలో వివిధ చోట్ల జరిగిన గణతంత్ర వేడుకల్లో ఎంపీడీవో మేరీరోజ్, ఎంపీపీ బడుగు రమేష్, తహసీల్దార్ తిరుమలరావు, ఎంఈవో బోడంనాయుడు, సీఐ స్వామినాయుడు, ఎస్ఐ రాజారావు, వైస్ ఎంపీపీ ఎ.నూకాలు, సర్పంచ్ పి.సింహాచలం, ప్రిన్సిపాళ్లు శ్రీనివాసరావు, సత్యరాజ్, హరూన్, వైస్ ప్రిన్సిపాల్ మోహన్, హెచ్‌ఎంలు మహేంద్ర, దేవేశ్వరరావు, ప్రభుదాస్, గోపాల్, మృదుబాషిణి, గీతాంజలి, సత్యనారాయణ, రామరావు, కేజీబీవీ ప్రత్యేకాధికారి శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

అడ్డతీగల: మండలంలో జరిగిన వేడుకల్లో అటవీ క్షేత్ర అధికారి లలితకుమారి, హెచ్‌ఎంలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

వై.రామవరం: మండలంలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో ఎస్ఐ సంతోష్‌కుమార్, సీఆర్‌పీఎఫ్ కమాండెంట్ ఎం.ఎల్.నాయుడు, తహసీల్దార్ కె.సుధాకర్, ఎంపీడీవో అశోక్‌కుమార్, ఎంఈవో కె.తాతబ్బాయదొర, ఏపీఎం మధుబాబు, ఏపీవో ప్రకాశ్‌బాబు, ఎస్‌బీఐ మేనేజర్ నాగరాజు, ఎంపీపీ కడబాల ఆనందరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కర్ర వెంకటలక్ష్మి, ఎంపీటీసీ వీరమళ్ళ సుబ్బలక్ష్మి, సర్పంచ్ పి.బాలురెడ్డి, నాయకులు కరణం కనకరాజు, మంచినీళ్ళ నారాయణరావు, సచివాలయ కార్యదర్శి మధుసూదనరాజు తదితరులు పాల్గొన్నారు.

చింతూరు: మండల కేంద్రంలో జరిగిన వేడుకల్లో ఎంపీడీవో రవిబాబు, ఎంపీపీ సవలం అమల, సర్పంచ్ కె.కన్నారావు, మండల పార్టీ కన్వీనర్ వై.రామలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గంగవరం: మండల వ్యాప్తంగా జరిగిన వేడుకల్లో తహసీల్దార్ శ్రీమన్నారాయణ, ఎంపీడీవో బి.శ్రీనివాసులు, అడిషనల్ ఎస్ఐ రెడ్డి, ప్రిన్సిపాల్ కె.కృష్ణ, వైద్యాధికారి డాక్టర్ భావన, ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు బేబిరత్నం, వైస్ ఎంపీపీ కుంజం గంగాదేవి, సర్పంచ్ కె.అక్కమ్మ, ఉప సర్పంచ్ పి.వెంకటేశ్వరరావు, ఎంఈవో మల్లేశ్వరరావు, ఆర్ఐ జిలానీ, హెచ్‌ఎం ప్రేమ్‌చంద్ పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండల కేంద్రంలో జరిగిన వేడుకల్లో ఎంపీడీవో కె.బాపన్నదొర, తహసీల్దార్ సుబ్రహ్మణ్యాచారి, హెచ్‌ఎం శ్రీనివాస్, ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు ఒడుగుల జ్యోతి, మండల పార్టీ కన్వీనర్ ఎస్.రామకృష్ణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ పురం: మండల కేంద్రంలో వివిధ చోట్ల జరిగిన వేడుకల్లో తహసీల్దార్ ఎస్.శ్రీధర్, ఏవో ఎం.రత్నకుమారి, ఏపీవో ఎం.సుధాకర్, ఎంపీపీ కారం లక్ష్మీ, జెడ్పీటీసీ సభ్యుడు వాళ్ల రంగారెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు బంధం విజయలక్ష్మి, సర్పంచ్ పి.సరోజని, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగలక్ష్మి పాల్గొన్నారు.

దేవీపట్నం: మండల కేంద్రంలో జరిగిన వేడుకల్లో ఎంపీపీ కుంజం మురళీ, జెడ్పీటీసీ సభ్యురాలు శిరశం సత్యవేణి, ఎంపీడీవో రత్నకుమారి, తహసీల్దార్, రామకృష్ణ, వైద్యాధికారి డాక్టర్ డేవిడ్, వైస్ ఎంపీపీ గారపాటి మురళీకృష్ణ ,సర్పంచ్‌లు కె.కృష్ణబాబు, కె.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మారేడుమిల్లి: మండలంలోని వివిధ చోట్ల జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మార్వో శ్రీనివాసరావు, ఎంపీడీవో వీర కిషోర్, సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐలు రాము, జ్వాలసాగర్, జెడ్పీటీసీ సభ్యుడు గొర్లె బాలాజీబాబు, సర్పంచ్ కొండా జాకబ్, వైస్ సర్పంచ్ వీరబాబు, హెచ్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక: మండల కేంద్రంలో జరిగిన వేడుకల్లో తహసీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో విఠల్‌పాల్, ప్రిన్సిపాల్ లక్ష్మీరాజం, హెచ్‌ఎంలు, డాక్టర్ పాల్‌రాజ్ ఇంజనీరింగ్ కాలేజీ చైర్మన్ వి.వరలక్ష్మి, నాగార్జున పాల్గొన్నారు. నేను సైతం స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ప్రసాద్, డాక్టర్ జి.ఆదామును సన్మానించారు.

మోతుగూడెం: మోతుగూడెం ఏపీ జెన్‌కో జల విద్యుత్ కేంద్రంలో జరిగిన వేడుకలో చీఫ్ ఇంజనీర్ డి.శ్రీధర్ జెండా ఆవిష్కరించారు. ఇతర ప్రాంతాల్లో గణతంత్ర వేడుకలు జరిగాయి.

కూనవరం: మండల కేంద్రంలో వివిధ చోట్ల జరిగిన వేడుకల్లో తహసీల్దార్ కె.అనసూయ, ఏపీవో శ్రీకాంత్, ప్రిన్సిపాళ్లు చంద్రశేఖర్, ప్రదీప్,హెచ్‌ఎం బాబూరావు, ఎంపీపీ పాయం రంగమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు గుజ్జా విజయ, సచివాలయ కార్యదర్శి సురేష్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



శివలింగపురంలో జెండాకు వందనం సమర్పిస్తున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, ఎంపీపీ శెట్టి నీలవేణి



జీకే వీధిలో జెండాను ఆవిష్కరిస్తున్న పోలీసులు



జి.మాడుగులలో జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ అప్పలస్వామి



మారేడుమిల్లిలో జెండాకు వందనం చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



డుంబ్రిగుడలో జెండాను ఆవిష్కరిస్తున్న డిప్యూటి తహసీల్దార్ ముజీబ్



దేవీపట్నంలో జెండాకు వందనం సమర్పిస్తున్న తహసీల్దార్ రామకృష్ణ



అడ్డతీగలలో జెండా ఆవిష్కరిస్తున్న అటవీ క్షేత్ర అధికారి లలితకుమారి



ముంచంగిపుట్టులో జెండాకు వందనం చేస్తున్న ఎంపీడీవో రమేష్, అధికారులు, నేతలు



రేఖపల్లి వెలుగు కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న ఏపీఎం సుధాకర్



మోతుగూడెంలో జెండాను ఆవిష్కరిస్తున్న ఏపీ జెన్‌కో ప్రాజెక్టు సీఈ శ్రీధర్



కూనవరంలో జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ అనసూయ



ఇంజనీరింగ్ కాలేజీలో పోలీస్ ప్రసాద్,ఆదామును సన్మానిస్తున్న యాజమాన్యం



వై.రామవరం మండల పరిషత్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

విజేతలకు బహుమతులు



విజేతలకు నగదును అందజేస్తున్న ఎస్‌వీఎం ఫార్మర్ ప్రొడ్యూసర్ సంస్థ ప్రతినిధులు సింహాచలం



విజేతలకు బహుమతులు అందిస్తున్న సీఐ రాంబాబు తదితరులు

పాడేరు రూరల్ : విధి నిర్వహణలో మృతి చెందిన గ్రామ సచివాలయ ఉద్యోగులు, గ్రామ వలంటీర్ల జ్ఞాపకార్థం జిల్లా కేంద్రమైన పాడేరులో నిర్వహించిన డివిజన్ స్థాయి క్రికెట్ టోర్నీలో విజేతలకు పాడేరు ఎస్‌వీఎం ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీలో గురువారం బహుమతులను అందజేశారు. టోర్నీ విన్నర్స్‌గా చింతపల్లి, రన్నర్స్‌గా జి.మాడుగుల, డుంబ్రిగుడ గ్రామ సచివాలయల జట్లు నిలిచాయి. సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కుర్రబోయిన సింహాచలం విజేత జట్టుకు రూ.40వేలు బహుమతి అందజేశారు. టోర్నీ నిర్వాహకులు, గ్రామ సచివాలయ ఉద్యోగులు కోటిబాబు, ఉమామహేశ్వరరావు, కోటి, రమణ, రాజబాబు, చంద్రమోహన్, ఎస్‌వీఎం ఫార్మర్ ప్రొడ్యుసర్ కంపెనీ సీఈవో కె.విశ్వనాథం, జీఎం కిముడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డతీగల: సంక్రాంతి పండుగ పురస్కరించుకుని అడ్డతీగలలో నిర్వహించిన అల్లూరి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా అడ్డతీగల పవర్ స్ట్రయికర్స్ జట్టు నిలిచింది. ‌‌ మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ సుబ్బు విరాట్ నిలిచాడు. మ్యాన్ ఆఫ్ ద సిరీస్‌గా శ్రీనివాస్ చింటు నిలిచినట్టు టోర్నీ నిర్వాహక కమిటీ కన్వీనర్ చింతపల్లి రఘు తెలిపారు. విజేతలకు ఎల్లవరంలో జరిగిన కార్యక్రమంలో అనంతబాబు తదితరులు బహుమతులు అందజేశారు. ఎంపీపీ బొడ్డపాటి రాఘవ, సీఐ వై.రాంబాబు, సర్పంచ్ పప్పుల చిట్టమ్మ, ఎస్ఐ అప్పలరాజు, వైఎస్సార్‌సీపీ యువజన విభాగ అధ్యక్షుడు సామిదాల రాజారమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ
- గ్రామాల్లో రాత్రి వరకు జరిగిన 'గడప గడపకు'



సంపంగిపుట్టులో చలిమంట వద్ద గ్రామస్తులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

హుకుంపేట: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. శోభకోట పంచాయతీ అర్లడా, ఈడల గొంది, సంపంగిపుట్టు, నందపుట్టు గ్రామాల్లో గురువారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో 226 గడపలను ఎమ్మెల్యే పాల్గుణ సందర్శించారు. పలు ప్రాంతాల్లో చీకటిపడ్డాక పర్యటించారు. చలిని సైతం లెక్కచేయకుండా ఇంటింటికీ వెళ్లి అప్యాయంగా పలకరించి, సంక్షేమ పథకాల అమలుతీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏజెన్సీ అభివృద్ధికి పెద్దపీట వేశారన్నారు. గిరిజనుల అభ్యున్నతికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తున్నారన్నారు. గ్రామాల్లో సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. అర్లడలో తాగునీటి బోరు ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఎంపీపీ రాజాబాబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు విశ్వేశ్వరరావు, సర్పంచ్‌లు చిన్నారావు, సాంబ, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు నాగరాజు, ఎంపీటీసీ కొండమ్మ, నాయకులు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు తాజంగిలో 'గడప గడపకు'

చింతపల్లి: తాజంగి పంచాయతీ రేగుబయిలు, వనజాజుల, బూడిదపాడు, ఉమ్మరాసగొంది,గొడుగుమామిడి, కరకపల్లి, బెన్నవరం, బోయపాడు, టి.కోరుకొండ తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించనున్నట్టు ఎంపీడీవో లాలం సీతయ్య తెలిపారు.